

## ట్రాఫిక్ , డ్రైన్స్ సమస్యలు పరిష్కరిస్తా

**- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**విశ్వంభర, వనస్థలిపురం :** ట్రాఫిక్ , డ్రైన్స్ సమస్యలు పరిష్కరిస్తా అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద పలు టీ హోటళ్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు తదితర కేంద్రలు ఉండడం వల్ల అక్కడికి వచ్చేవారు తమ వాహనాలు ఇష్టారీతిన పెట్టడం వల్ల ఉదయం , సాయంత్రం పూట తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఎర్పడడం జరుగుతుంది అని వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలవడం జరిగింది. షాపింగ్ కాంప్లెక్స్ నందు గతంలో వేసిన డ్రైన్స్ చిన్నగా కావడం వల్ల ప్రతిరోజూ రోడ్డు మీద డ్రైన్స్ నిండి రోడ్డు మీద మురుగునీరు పొంగ్గిపొర్లుతున్నాయి అని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి ట్రాఫిక్ విషయంలో స్థానిక ట్రాఫిక్ ఏ.సీ.పీ.నవీన్ రెడ్డి కి ఫోన్ చేసి ఒకసారి స్థలంలో అధికారులచే వెళ్లి పరిశీలించాలని కోరారు.అలాగే డ్రైన్స్ విషయంలో స్థానిక వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి గారికి ఫోన్ చేసి ఒకసారి అట్టి స్థలంలోకి వెళ్లి తగు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ట్రాఫిక్ సమస్య , డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ్ రావు,జనరల్ సెక్రటరీ విట్ట దుర్రయ్య,కోశాధికారి నయీమ్ , జక్కిడి ప్రభాకర్ రెడ్డి, గోవర్దన్,లక్ష్మణ్,సునీల్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- చైర్మన్ సురేందర్ గుప్తా**



**విశ్వంభర, సరూర్ నగర్ :** మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా అన్నారు. శుక్రవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ గుప్తా మాట్లాడుతూ నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాస్, మాణిక్యం, ఈర్లపాటి యాదగిరి, జగినీ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


## దిశలో చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స



**విశ్వంభర, నాగోల్ :** పుట్టుక తో వచ్చే మల ద్వారా లోపం,తక్కువ బరువు ఉన్న చిన్నారికి యల్ బి నగర్ లోని దిశ చిల్డ్రన్స్ హాస్పిటల్ బృందం పలు చికిత్స లు చేసి విజయవంతం గా నిర్వహించినట్లు న్యూనటాలాజిస్ట్ డాక్టర్ ప్రదీప్ వెల్లడించారు. నల్గొండ జిల్లా ఆరె గూడెం ప్రాంతానికి చెందిన నవ్య అనే మహిళ కు 40వారాలకు పుట్టాల్సిన శిశువు 32వారాలకు జన్మించగా దీంతో ఆ ఆడ శిశువు కు తక్కువ బరువు, మల ద్వారా లోపం తో బాధపడుతూ గత నెల 8న యల్ బి నగర్ లోని దిశ హాస్పిటల్ లో చేరగా సుమారు ఒక కేజీ నుండి కేజీన్నర బరువు పెరిగే దాక చికిత్స ను 34రోజుల్లో పూర్తి చేసి కార్పొరేట్ స్థాయి కంటే తక్కువ ఫీజు తో చికిత్స అందించి వారిని క్షేమంగా ఇంటికి చేర్చామని వెల్లడించారు.శిశువు తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమ్మక్క–సారక్క జాతరలో భక్తుల ఇక్కట్లు

**విశ్వంభర, అమీన్పూర్ :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం అమీన్పూర్‌లో నిర్వహిస్తున్న సమ్మక్క-సారక్క జాతరలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ, ఆలయ కమిటీతో పాటు పోలీస్ వ్యవస్థ తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.సమ్మక్క-సారక్క జాతరకు వచ్చే ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు భక్తుల రద్దీతో ప్రాంతం కిటకిటలాడింది. దర్శనార్థం వచ్చిన భక్తులు సుమారు రెండు గంటల పాటు తోపులాటలో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్యూ లైన్లు ఏర్పాటు చేయకపోవడం, భక్తుల రద్దీని నియంత్రించేందుకు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. అదే విధంగా పోలీసుల పర్యవేక్షణ కూడా సరైన స్థాయిలో లేకపోవడంతో జాతర ప్రాంగణం అస్తవ్యస్తంగా మారిందని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం కనీస ఏర్పాట్లు కూడా లేకపోవడం పట్ల స్థానికులు, భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



### స్కాలర్షిప్ బకాయిలు 800 కోట్ల రూపాయలు విడుదల చేయకపోతే..

# సచివాలయాన్ని ముట్టడిస్తాం : ఎంపీ ఆర్ కృష్ణయ్య

**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు 800 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వంద కాలేజీ బసీ హాస్టళ్లు, 119 బీసీ గురుకులాలను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న బీసీ ఉన్న గురుకులాల్లో 20 శాతం సీట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాదు ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పి. మోదిరాందేవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్కాలర్ షిప్ పీజు బకాయిలు విడుదల చేయాలన్న డిమాండ్తో ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు బారీ ఎత్తున కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ... స్కాలర్షిప్ ఫీజు బకాయిలు స్కీమ్ను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఫీజు బకాయిలను



చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీని వల్ల కొంత మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మకిషన్ల శాఖగా మారిందని కవి స్టేషన్లు వచ్చే వాటిని నిధులు మంజూరు చేస్తూ విద్యార్థుల ఫీజు బకాయిలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికే రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్రెడ్డి రెండున్నర లక్షల కోట్ల రూపాయలు అప్పుతెచ్చారని విద్యార్థుల స్కాలర్షిప్లు, పీజు రీయింబర్స్మెంట్ బకాయిల కోసం మరో పదివేలకోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మరో వైపుఉ ఫీజుల స్కీమ్లు ఎత్తివేయడానికి ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ ట్రస్ట్ బ్యాంక్ ద్వారా ఫీజులు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన చెప్పారు. బీసీ విద్యార్థులు చదవకుండా అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నారని దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రభ/త్వం ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ మోది రాందేవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగళ్ల సతీష్ , బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జి. అనంతయ్య, బీసీ సంఘం నాయకులు శివకుమార్ యాదవ్, నిమ్మల వీరన్నతోపాటు విద్యార్థి సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1,51 116 మందితో శివ సహస్రనామ పారాయణం

**విశ్వంభర, హైదరాబాద్ :** శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి ఇంటర్నేషనల్ ది పార్ట్ ఆఫ్ ధర్మో రక్షతి రక్షితః ట్రస్ట్, వాసవి ఇంటర్నేషనల్ పరివార్ మహిళా విభాగ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు, హిందూ ధర్మ పరిరక్షకులు శివ స్వామి సమక్షంలో మణిద్వీప వర్ణన భగవద్గీత శ్లోకాలు శివ సహస్రనామ పారాయణములు ,హనుమాన్ చాలీసా ను 1,51 116 మంది భక్తులతో సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్స్ లో ఫిబ్రవరి 22న నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం వాసవి సేవా కేంద్రంలో శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు శివ స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ జగిని శ్రీనివాస్,వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ, యల్ వి కుమార్, రమేష్, హేమ, కొడుమూరు దయాకర్,కొత్త రవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

**కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు , మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ రావు**





**విశ్వంభర, జహీరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ మేరాజ్ ఉన్నాసా బేగం , కో ఆప్షన్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్, నాయకులు మోయిన్‌తో పాటు పలువురు మహిళా నాయకులు తమ సొంత రాజకీయ గూటి అయిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో తిరిగి చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన చేరికల కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ రావు , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ల సమక్షంలో కాంగ్రెస్ నాయకులు గులాబీ కండువాలు కప్పుకొని అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలోకి ప్రవేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాటం చేస్తూ, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తుతూ ముందుకు సాగుతుండటమే తమ చేరికలకు ప్రధాన కారణమని నాయకులు తెలిపారు. జహీరాబాద్ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్రను మరింత బలోపేతం చేయనున్నట్లు వారు స్పష్టం చేశారు.జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో రెండు ఏళ్లుగా ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, గత ప్రభుత్వం ప్రారంభించిన పనులను నిలిపివేసిందని అన్నారు, కేసీఆర్ సర్కారు మళ్లీ అధికారంలోకి రావాలని అన్ని వర్గాలు భావిస్తున్నాయి అందులో భాగంగానే బీ ఆర్ ఎస్ లో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దానం భవితవ్యంపై ఉత్కంఠ!

**ఎమ్మెల్యే దానం అనర్హత పిటిషన్**

**స్పీకర్ ఎదుట కీలక విచారణ**

**ఫిబ్రవరి 18కి వాయిదా**



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్ర రాజకీయాల్లో గత కొంతకాలంగా వేడి పుట్టిస్తున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపుపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇవాళ అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో విచారించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను స్పీకర్ విచారణకు స్వీకరించారు. విచారణకు పిటిషనర్ పాడి కౌశిక్ రెడ్డి తన న్యాయవాదులతో కలిసి రాగా, దానం నాగేందర్ కూడా తన న్యాయబృందంతో హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉన్నందున విచారణను వాయిదా వేయాలని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరడంతో, స్పీకర్ తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేశారు.

**సుప్రీంకోర్టు డెడ్ లైన్.. స్పీకర్ వేగం**

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు విధించిన గడువు రేపటితో ముగియనుండటంతో స్పీకర్ విచారణను వేగవంతం చేశారు. గతంలో కూడా పలువురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ తిరస్కరించిన నేపథ్యంలో, ఇప్పుడు దానం నాగేందర్ విషయంలో ఏ అడుగు వేస్తారనేది మిగిలిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఒక సంకేతంగా మారనుంది. ఒకవేళ దానంపై అనర్హత వేటు పడితే, అది రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించడం ఖాయం. అటు బీఆర్ఎస్ తమ నైతిక విజయం కోసం పోరాడుతుండగా, ఇటు అధికార కాంగ్రెస్ న్యాయపరమైన రక్షణ కోసం ప్రయత్నిస్తోంది. ఫిబ్రవరి 18న జరిగే విచారణలో దానం నాగేందర్ సభ్యత్వంపై తుది క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## తెలంగాణ యువతే 'గ్లోబల్ వర్క్ ఫోర్స్' : శ్రీధర్ బాబు

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ యువతను అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా 'గ్లోబల్ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. హైదరాబాదు హైటెక్ సిటీలో శుక్రవారం నిర్వహించిన 'ఫీస్టా 2026' సదస్సులో ఆయన మాట్లాడుతూ...భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థను శాసించేది మూలధనం కాదని, నైపుణ్యమేనని స్పష్టం చేశారు. నిరంతరం నేర్చుకునే తత్వమే వృద్ధికి ఆధారమన్నారు. తెలంగాణను కేవలం ఉద్యోగాలు సృష్టించే రాష్ట్రంగా కాకుండా, పరిశ్రమలకు భవిష్యత్తు భాగస్వామిగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.




ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశ, విదేశీ టెక్ కంపెనీల ప్రతినిధులు, ఫీస్టా నిర్వాహకులు పాల్గొన్నారు.




## పరకాల సబ్ జైలును సందర్శించిన డీజీ ప్రిజన్స్ డా. సౌమ్య మిశ్రా

**విశ్వంభర, పరకాల :** పరకాలలోని సబ్ జైలును డీజీ ప్రిజన్స్, కారెక్షనల్ సర్వీసెస్ డా. సౌమ్య మిశ్రా జైలు ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించి ఖైదీలకు అందుతున్న వసతులు, సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సంక్షేమం, జీవన పరిస్థితులు, పునరావాస చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలను మానవీయంగా చూడటం, సంస్కరణాత్మక విధానాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆమె ఈ సందర్భంగా సూచించారు.అనంతరం సబ్ జైలు, పరాకాలలో పదవీ విరమణ ఫెలిసిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ గా పదవీ విరమణ చేయనున్న గడ్డం దైనమ్మ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.దైనమ్మ నిష్కలంకమైన సేవలు, శాఖ పట్ల చూపిన నిజాయితీ, అంకితభావాన్ని ప్రశంసించారు. సేవలకు గుర్తింపుగా ఉద్యోగుల నెలవారీ విరాళాలతో కూడిన వెల్ఫేర్ ఫండ్ నుంచి చెక్కును పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ డీఐజీ ఆఫ్ ప్రిజన్స్ ఎం. సంపత్ , వరంగల్ డీఎస్జేఓ పి. వెంకటేశ్వర స్వామి , సబ్ జైలు, పరాకల సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ , ఇతర కారాగార శాఖ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## తెలంగాణ జన జాగృతి ఫోరమును తొలగిస్తున్నాను

**- వ్యవస్థాపక అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి**



**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ జన జాగృతి ఫోరంను 2016లో ప్రారంభించడం జరిగిందని, గత కొన్ని నెలలుగా అచేతనంగా ఉండడం వల్ల తెలంగాణ జన జాగృతి ఫోరమును పూర్తిగా తొలగిస్తున్నానని తెలంగాణ జన జాగృతి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. కాలానికి అనుగుణంగా తగు అభివృద్ధి నిమిత్తమై కొత్త బాడీ ( సభ్యులను) నియమించడం జరుగుతుందని తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు అందరిపైనా ఉండాలి




**విశ్వంభర, మలక్ పేట్ :** పాతబస్తీలోని ప్రభుత్వ బాలుర అందుల పాఠశాలలో సమ్మక్క సారలమ్మ పూజ నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి బహదూర్పురా డిప్యూటీ ఈవో పొమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ యొక్క జీవిత చరిత్ర గురించి వారు చేసిన వీరోచితమైన పోరాటం వల్ల గిరిజనుల యొక్క ఆరాధ్య దేవతగా నిలిచిపోయారని ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరి పైన ఉండాలి అని అన్నారు. సమ్మక్క సారలమ్మ యొక్క జాతర గురించి ఈ జాతర ఆసియాలోనే అతి పెద్ద గిరిజనుల జాతర అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జ్ సద్గుణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడి వెంకట్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 37వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కాసం శేఖర్. ఆయన వెంట కాసం వెంకటేశ్వరులు, వందన వేణు ఉన్నారు.